వైద్య శిబిరాన్ని పరిశీలించిన డీఎంఅండ్‌హెచ్‌వో

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి నాగరాజు పరిశీలించారు. ఎంపీడీవో భాగ్యలక్ష్మీ పర్యవేక్షణలో కొనసాగిన శిబిరంలో ఎర్రగుంట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ ప్రియాంకతో పాటు ప్రత్యేక వైద్యులు డాక్టర్ పి.మహేష్, డాక్టర్ శ్రీవిద్య పాల్గొని వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రంతుల్లయ్య, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొని తమవంతు సహకారం అందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 24, జనవరి 2024 | 8 పేజీలు

పారిశుధ్య సిబ్బందికి వేతన బకాయిలు చెల్లించాలి:ఏఐటీయూసీ

15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లించాలని డిపిఓకు వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేస్తున్న జగనన్న 'క్లాప్ మిత్ర'లకు నెలల తరబడి వేతనాలు అందడంలేదని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం నిధులనుంచైనా చెల్లించాలని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి ఛాంబర్‌లో ప్రభాకర్ రెడ్డికి స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ (ఏఐటియుసి) గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా, యూనియన్ నాయకులు ఆనందరావు, కళ్యాణ్‌లు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను తన ఖాతాలకు మళ్లించుకోవడంతో పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిధులు అందుబాటులో వున్న పంచాయతీల్లో కొంతమేర వేతన బకాయిలు చెల్లించినప్పటికీ అత్యధిక పంచాయతీల్లో ఆరు నుంచి పది నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకం కింద గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న 'క్లాప్ మిత్ర'ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వేతన బకాయిల చెల్లింపు కోసం ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించడంలేదని జిల్లాలో కొన్ని మండలాల్లో నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో క్లాప్ మిత్రలు పారిశుధ్య పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని, కొందరు కార్మికులు ఇప్పటికే ప్రత్యామ్నాయ పనులను వెతుక్కుంటున్నారని తెలిపారు.

చారిత్రాత్మక పోరాటం నడిపిన అంగన్వాడీలకు అభినందనలు

రాచరిక పాలన సాగిస్తున్న జగన్‌కు రాజకీయ సమాధి తప్పదు
అంగన్వాడీల ఉసురు ఊరికే పోదు -అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: 42 రోజులుగా గతంలో ఎన్నడూ లేని విధంగా శాంతియుతంగా, మొక్కవోని ధైర్యంతో పోరాడి పాక్షిక విజయం సాధించిన అంగన్వాడీలకు అభినందన, అడుగడుగునా ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేస్తూ రాచరిక పాలనకు పరాకాష్టగా మారిన జగన్మోహన్ రెడ్డి పాలనకు 2024 ఎన్నికలు స్వస్తి చెప్పనున్నాయని మంగళవారం స్థానిక కడప ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో అఖిలపక్ష పార్టీ, ప్రజా సంఘాల నాయకులు గాలి చంద్ర, రామ్మోహన్ రెడ్డి, సత్తార్, డాక్టర్ శ్రీనివాసులు, అవ్వారు మల్లికార్జున, గురప్ప, బాబు బాయ్, కృష్ణ, సుబ్రహ్మణ్యం, ఎం వి. సుబ్బారెడ్డి, జి. వేణుగోపాల్, బాదుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి రాగానే పక్క రాష్ట్రాల కంటే అధికంగా జీతభత్యాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పిస్తానని నమ్మబలికి అధికారాన్ని చేపట్టి ఐదు సంవత్సరాలైనా అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీల పై ఉసిగొలిపి, సిడిపిఓలు, సూపర్వైజర్ల ద్వారా బెదిరింపులకు దిగినా వెనుతిరగకుండా ఉద్యమించాలన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన గత ప్రభుత్వాలకు పట్టిన గతే జగన్కు పడుతుందని తన రాజకీయ సమాధికి తానే అంగన్వాడీల ద్వారా పేర్చుకున్నారని అన్నారు. డిమాండ్స్‌లో కొన్నిటిని సాధించుకొని పాక్షిక విజయం పొందిన అంగన్వాడీల పోరాటాన్ని ఈ సందర్భంగా అభినందిస్తూ, జగన్ నిరంకుశత్వంపై ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, అంగన్వాడీల పోరాటం అన్ని వర్గాలకు ప్రేరణగా నిలుస్తుందని వారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సావంత్ సుధాకర్, పల్లవోలు రమణ, డిహెచ్‌పిఎస్ మునయ్య, నాగేశ్వర రావు, రైతు సంఘం పి భాస్కర్, దస్తగిరి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, యానాదయ్య, చెన్నారెడ్డి, ఏఐవైఎఫ్ సంజీవ్, ఏఐఎస్ఎఫ్ శివశంకర్, చంద్ర, తేజ, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

నష్టాలబాటలో పూదోట రైతులు

విశాలాంధ్ర-పులివెందుల: పూదోట రైతులు నష్టాలబాటలో పయనిస్తున్నారు. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాలు మరో వైపు ప్రతికూల పరిస్థితులు ఎదురుకావడంతో సాగు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ధర కూడా గిట్టుబాటు కాలేదని సాగు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాలం కలిసిరావడంతో రైతులు పూదోటల సాగుపై దృష్టి సారించారు. ఏ సమయానికి ఆ పంట వేయడం రైతులకు పరిపాటి. ఏడాదిలో అక్టోబరు చివరి వారం లేదా నవంబరు మొదటి వారం నుంచి పూలసాగు చేపట్టారు. పూర్తిగా నీటి వసతిపై ఆధారపడి పూలసాగు చేశారు. పూలసాగుపై రైతులు ఎన్నో ఆశలు పెంపుకున్నారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పూల సాగు చేపట్టారు. ఆహార ధాన్యాలు, వాణిజ్య, ఉద్యాన పంటలతో పాటు పూల సాగు చేపట్టడం ఈ ప్రాంత రైతులకు అలవాటు. అధిక విస్తీర్ణంలో సాగు చేపట్టకపోయినా ప్రతి రైతు తమకున్న పొలంలో సెంట్ల విస్తీర్ణంలో పూల సాగు చేపడతారు. చామంతి, సన్నజాజి, ముద్ద బంతి, జాజి రకాలతో పాటు కాగితాల పూల సాగు చేపడతారు, నవంబర్ నుంచి మార్చి వరకు పండుగులు, పర్వదినాలు, జాతరలు, తిరునాళ్లు వంటి దైవిక కార్యక్రమాలు రానున్నడంతో పూలకు మంచి గిరాకీ ఉంటుందని రైతులు చెబుతున్నారు, అలాగే కార్తీక మాసంలో అయ్యప్ప, శివమాల వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఈ ప్రాంత ప్రజలు శ్రీకారం చుడతారు., మండల పూజ, పడిమెట్ల పూజ, అంబలి పూజ వంటి కార్యక్రమాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడతారు. ఈ క్రమంలో పూలకు గిరాకి ఉంటుందని తద్వారా తమకు కూడా కాస్త ఆదాయంతో ఊరట లభిస్తుందని రైతులు ఆశించారు. ఈ ప్రాంతంలో సాగు చేసిన పూలను స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాలు బెంగుళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. పూలసాగు చేపట్టిన తర్వాత నెల లేదా నెలన్నర వ్యవధి కాగానే పూలసాగు దిగుబడి ప్రారంభమవుతుంది. అదే విధంగా రైతుకు కూడా రాబడి మొదలవుతుంది. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి సాగు చేసి, ఎన్నో ఆశలు నింపుకున్న పూల రైతుకు కష్టాలు ఎదురయ్యాయి. ప్రభుత్వం స్పందించ సాగు చేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ వసతి కల్పించాల్సిన బాధ్యత ఉంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, అధికారులు, అధికారపార్టీ నాయకులు చొరవ చూపాలని వారు కోరారు.

అంగీకరించిన డిమాండ్లను అలసత్వం లేకుండా జీవోలు ఇవ్వాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్లతో జరిపిన చర్చల్లో అంగీకరించిన డిమాండ్లను అలసత్వం లేకుండా మినిట్స్, జీవోలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ నాయకురాళ్లు విజయచంద్రిక, శివ నారాయణలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పెన్నానగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీల రాష్ట్ర చరిత్రలో సుదీర్ఘంగా 43రోజుల పాటు సమ్మె జరిపినటువంటి చరిత్ర జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలోనేనన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎస్మా ప్రకటించిన భయపడకుండా లక్షమంది అంగన్వాడి మహిళలు వీరోచితంగా పోరాడారన్నారు. ఛలో విజయవాడకు బయలుదురి అంగన్వాడీలను అడుగడుగున తనిఖీల పేరుతో ఎక్కడికక్కడే నిలిపివేసిన తమ సంస్థ అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు కోసం వేతనాల పెంపు కోసం అధికారుల రాజకీయ నాయకుల వేధింపులను ఆపాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఎన్నో కష్టాల నష్టాలను ఎదుర్కొని నిలబడిన పోరాడి విజయం సాధించిన అంగన్వాడీలకు అభినందనలు తెలిపారు. సమ్మె కాలం 42రోజుల వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకారం చేసిందని, జీతాలు పెంచేందుకు హామీ మూడు రోజుల్లో ఎంత పెంచుతారు అన్నది జీవో విడుదల చేయాలని, గ్రాట్యుటీ వర్కర్‌కు లక్ష ఇరవై వేలు, హెల్పర్‌కు రూ.50వేలు చెల్లించేందుకు, వైఎస్సార్ భీమా అంగన్వాడీలకు వర్తింపజేయాలని, అంగన్వాడీల వేధిస్తున్న యాప్‌ల స్థానంలో ఒకే యాప్ ద్వారా వివరాలు సేకరణకు అంగీకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ పథకాలు(అమ్మఒడి, చేయూత) మొదలగు వాటివి అంగన్వాడీలకు వర్తింపచేయాలని అన్నారు. పెట్టిన కేసులు, షోకాజ్‌నోటీసులు, టెర్మినేషన్ ఆర్డర్లు రద్దు చేసుకునేందుకు ప్రభుత్వం అంగీకారం చేసిందన్నారు. అయితే అమలులో ఆలస్యం జరగకుండా సత్వరం లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలని లేని పక్షంలో తిరిగి ఆందోళన బాట పడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు వై.హరి, అంగన్వాడీ అసోసియేషన్ నాయకురాళ్లు గౌసియా, సుభాషిని, గంగులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీ గణతంత్ర వేడుకలకు సర్పంచ్ వినోద్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెల 26 జనవరి 2024 న శుక్రవారం రోజున జరిగే గణతంత్ర వేడుకలలో పాల్గొనడానికి వివి ఖండ్రిక గ్రామపంచాయతీ సర్పంచ్ డైనమిక్ యంగ్ లీడర్ శ్రీరాం వినోద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు మండలం నుండి ఎంపికయ్యారు.తోటి సర్పంచులు, ఎంపిటిసి లు, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు వీరాభిమానులు తొండం రాజేంద్ర,మల్లు కృష్ణారెడ్డి, పందేటి జనార్దన్ రాజు, సింగమాల రాజగోపాల్, కొరముట్ల చంద్రశేఖర్, తదితరులు వినోద్ ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.తన ఎంపిక ద్వారా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కు,వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి కు, గ్రామపంచాయితీ ప్రజలకే ఈ గౌరవం దక్కినట్లు వినోద్ పేర్కొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అట్లూరు : యువ నాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జున్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, శివయ్య స్వామి, బోవిల్ల. నరసింహారెడ్డిలు నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ముందుకు సాగేలా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలన్నారు. అనంతరం రెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనందోత్సవాల నడుమ ఒకరికి మరొకరు కేక్ తినిపించుకుంటూ వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, ఉత్సాహ వంతుడు యువ నాయకుడు సంజీవ్, గంగిరెడ్డి, నర్సారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, అల్లం, వెంకటసుబ్బయ్య, రామ సుబ్బారెడ్డి, బొగ్గల సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాసల,ఐవారయ్య, రాజు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బిల్డింగ్ ఒకరికి..బిల్లు మరొకరికి

లబోదిబో అంటున్న లబ్దిదారుడు
చోద్యం చూస్తున్న హౌసింగ్ అధికారులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని నాగలకుంట్ల గ్రామానికి చెందిన బొజ్జ బాలకొండయ్య తండ్రి చిన్న జెల్లెన్నకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రభుత్వం పక్కా ఇండ్లు మంజూరు చేసింది. ఇంటి నిర్మాణం కొరకు నాలుగు విడతలుగా ఒక లక్ష పదివేల రూపాయలు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి జమ చేయడం జరిగింది. జమ ఐన డబ్బులు ఇప్పించండి అని అధికారుల చుట్టూ తిరిగి మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని లబ్ధిదారుడు లబోదిబోమంటున్నాడు. నేను పేద వాడిని, ఇంటి నిర్మాణం కోసం అప్పుచేసి ఇల్లు కట్టాను. అధికారులు నాలుగు విడతలుగా ఏ విధంగా జమ చేస్తారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాకు రావలసిన డబ్బులు ఇప్పించాలని లబ్దిదారుడు సంబంధిత అధికారు లను కోరుతున్నాడు.

కుప్పాలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-సిద్దవటం : రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధుల కోసం ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ధర్నా విజయవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వం 900 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా ధర్నా పాల్గొని నిధులు రావడానికి కృషి చేసినందుకు గాను సిద్దవటం మండలం బొగ్గిడివారిపల్లె మాజీ సర్పంచ్, కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్యకు విజయవాడలో పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు పూలమాలలు వేసి శాలువతో సత్కరించినట్లు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలిపారు. కార్యక్రమంలో కడప జిల్లా మునిరెడ్డి, చిత్తూరు జిల్లా సింగంశెట్టి సుబ్బరామయ్య, కర్నూలు జిల్లా ప్రతాపరెడ్డి, కృష్ణా జిల్లా మచిలీపట్నం జనసేన పార్టీ నేత గల్లా త్రిమూర్తి మరియు పంచాయతీ రాజ్ చాంబర్ కమిటీలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె విరమణ నేపథ్యంలో

అంగన్వాడి కార్యకర్తలు, ఏఐటియూసి నాయకులు సంబరాలు

విశాలాంధ్ర - మైదుకూరు : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ గత 42 రోజులుగా మొక్కవోని పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని, కుయుక్తులను సైతం ఎదుర్కొని సమ్మెను జయప్రదం చేసి, తమ కోర్కెలు సాధించుకున్నందుకు అంగన్వాడీలకు అభినందనలను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్ లు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జీతాలు పెంచడానికి అంగీకరించి అంగన్‌వాడీ సంఘాలతో ఒప్పందం చేయడం హర్షణీయమన్నారు. అంగీకరించిన అంశాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎటువంటి కక్షసాధింపులకు పాల్పడకుండా ఉద్యోగుల హక్కులను గౌరవించాలన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు జరపమని గత 42 రోజులుగా సమ్మె చేసిన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక విధాలుగా అంగన్‌వాడీలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టించిన రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలయ్యిందన్నారు. లబ్ధిదారులు, ప్రజలు ప్రభుత్వ చర్యలను నిరసించి ఉద్యోగులకు అండగా నిలబడ్డారని,ఎస్మాను ధిక్కరించి పోరాడారన్నారు. కలెక్టర్లు నోటీసులిచ్చినా అంగన్‌వాడీలు బెదరలేదనితిరిగి తగు సమాధానమిచ్చారన్నారు. ఉద్యోగాలు పీకివేస్తామని, కొత్త రిక్రూట్‌మెంట్ చేసుకుంటామని నోటీసులిచ్చి, భయపెట్టి, బెదిరించినా లొంగలేదన్నారు. కార్మికుల ఐక్యత, ఇతర సంఘాల, రంగాల కార్మికుల సంఘీభావం, ప్రజల మద్దతు అవసరమని అంగన్‌వాడీ సమ్మె తెలియజేస్తున్నదని,సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సంఘాలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి చిన్నమ్మ చెన్నమ్మ అంగన్వాడి నియోజకవర్గ నాయకులు రిజ్వానా, శోభ, సుజాత, ఆయేషా, పద్మావతి కేకును కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య కార్యకర్తలు అందరికీ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు బి. పిరయ్య, అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి, జయశ్రీ, చంద్రకళ, వెంకటలక్ష్మి, అన్నపూర్ణ, భారతి, రాధా, రమాదేవి, విజయలక్ష్మి, ఛాయా, సరస్వతి, సుభద్రమ్మ, రుహానాబి, కవిత, సునీత, రమ, రామాంజనమ్మ, తులసి, మాధవి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : యువ నాయకులు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహం నందు మరియు అల్ సిఫా మానసిక వికలాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అల్పాహారం విందును ఏర్పాటు చేశారు. అనంతరం మదరసాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని పలకరిం చుకుంటూ పోతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ దిగ్విజయంగా పాదయాత్ర పూర్తి చేసుకున్న మా యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టామని వారు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. నారా లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారని కాలువలు ఎల్ఈడి బల్బులు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు లోకేష్ బాబుల సారథ్యంలో రాష్ట్రం నలుమూలల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రానికి కావలసిన పరిశ్రమలు తీసుకురావడంలో తమకు సాటి ఎవరూ లేరన్నారు. పాదయాత్రలో ఉన్నారా లోకేష్ అల్లు పెరగకుండా మహిళలను యువకులను వృద్ధులను విద్యార్థులను నాయకులను కలుసుకుంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారన్నారు. ఈ పాదయాత్ర కుప్పంలో మొదలు పెట్టుకుని విశాఖపట్నం వరకు ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ ఎన్ని కేసులు పెట్టినప్పటికీ లెక్కచేయకుండా తనదైన శైలిలో పాదయాత్ర విజయవంతం చేయడం ఆయనకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు నగర్ ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, జయరామిరెడ్డి, మామిళ్ళ శివ, జింక శ్రీనివాసులు మురళీమోహన్ రెడ్డి, నాసర్ అలీ, పాలకొండ మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మహిళ నాయకురాలు స్వర్ణలత, మీనాక్షి, అమరావతి శ్రీదేవి, దేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చెడిపోయిన పాలు.. అధ్వాన వ్యవస్థలో అంగన్‌వాడీ సెంటర్లు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ఉచితంగా పౌష్టికాహారం అందించే పథకానికి గండి పడింది. పోరుమామిళ్ల గిరినగర్ రెండవ అంగన్వాడి సెంటర్లో కుళ్లిన చెడిపోయిన పాలు దేనికి పనికిరాని పౌష్టికాహారం దర్శనమిచ్చాయి. అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు, గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం కుళ్ళిపోయి కనిపిస్తుంటే మరి సూపర్‌వైజర్లు, సిడిపిఓలు ఎక్కడ పర్యవేక్షించి పట్టించుకోకపోవడంతో గర్భిణీ స్త్రీలకు, పసిపిల్లలకు అందవలసిన పౌష్టికాహారం ఎందుకు పనికి రాకుండా కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది.40 రోజులు పైగా అంగన్వాడీ వర్కర్లు తమకు జీతాలు పెంచాలని ధర్నాలు, దీక్షలు చేపట్టడంతో విధులకు హాజరు కాలేదు. ఈ సమయంలో పౌష్టిక ఆహారం గర్భిణీ స్త్రీలకు, తల్లులకు, బిడ్డలకు అందవలసిన పౌష్టికాహారం ఎందుకు పనికి రాకుండా పోవడంతో భారీ నష్టం వాటిల్లింది. పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వానికి భారీ గండి పడింది. పాలు, చెక్కీలు, ఖర్జూరాలు కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతుంటే అధికారులు మాత్రం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయంగా వివరణ కోసం సిడిపిఓ, సూపర్వైజర్లను అడిగేందుకు ప్రయత్నించగా వారు అందుబాటులో లేరు.

30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజక వర్గం దువ్వూరు మండలం ముడిండ్లపల్లి గ్రామం మరియు గరుగు గ్రామం నుండి 30 కుటుంబాలు జనసేనా పార్టీలో చేరిన సందర్భంగా జనసేనా నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య వారికి జనసేనా కండువాలు కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేనా నాయకులు గాజుల జయరామ్, కల్లూరు ప్రసాద్, పూజారి శేషయ్య ,గాజుల చంద్ర, వెంకట సుబ్బయ్య, తప్పెట శేఖర్ మరియు రాజల వెంకటస్వామి, కొండపేట సుబ్బారాయుడు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరాముని గ్రామోత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామ ఆలయంలో సోమవారం రాత్రి శ్రీరాముని విగ్రహన్ని వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అయోధ్య రామాలయంలో శ్రీరాముని విగ్ర ప్రతిష్టను పురస్కరించుకొని మాచుపల్లి గ్రామంలో శ్రీ సీతారామ, లక్ష్మణ ఆంజనేయ స్వాముల ఉత్సవ మూర్తులతో పాటు, శ్రీరాముని విగ్రహాన్ని గ్రామంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను అలంకరించి పల్లకిలో ఉంచారు. గ్రామం లోని శ్రీ రామా ఆలయం వద్ద నుంచి శాంతినగర్, మాచుపల్లి పురవీదుల్లో స్వాముల వారిని, శ్రీరాముని విగ్రహాన్ని యువకులు, పెద్దలు, మహిళలు జై శ్రీరామ్ అంటూ నినాదాలు పలుకుతూ గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారి పల్లకి నివాస గృహాల గుమ్మం వద్దకు రాగానే మహిళలు స్వామి వారికి కాయ, కర్పూలను సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామి వారి గ్రామోత్సవం వద్ద మహిళలు, యువత కోశాటం భజనలు, మంగళ వాయిద్యాలతో బాణాసంచా పేల్చుతూ ఎంతో వైభవోపేతంగా స్వామివారి గ్రామోత్సం నిర్వహించారు. గ్రామోత్సవానికి వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

చిలమకూరులో లోకేష్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువనేత లోకేష్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేశాడని గుర్తుచేశారు. జరుగనున్న ఎన్నికల్లో పార్టీ అత్యధిక సీట్లు కైవసం చేసుకోవడంతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిబ్బంది లేక బోసిపోయిన గ్రామ సచివాలయం

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం గ్రామ సచివాలయం తలుపులు సరిగా తెరవకుండా విధి నిర్వహణ చేస్తున్న సిబ్బంది ఉన్న సిబ్బంది క్యాస్ట్ సర్వే వెళ్లారని సిబ్బంది తెలియజేశారు. గ్రామస్తులు సచివాలయ వ్యవస్థ పై సిబ్బంది విధి నిర్వహణలో సరిగా విధులకు హాజరు కావడం లేదని గ్రామస్తులు తెలియ జేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీ సంధ్యారాణి మాట్లాడుతూ మొత్తం సచివాలయ ఉద్యోగస్తులు 11 మంది ఉన్నారని డిప్యూటేషన్ పై ఇద్దరు వెళ్లారని ఇద్దరు మెడికల్ లో ఉన్నారని మిగతా సిబ్బంది క్యాస్ట్ సర్వేపై వెళ్లారని గ్రామపంచాయతీ సెక్రటరీ సంధ్యారాణి తెలియజేశారు. సిబ్బంది లేకపోవడంతో సచివాలయంకు వచ్చిన కొంతమంది గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు గ్రామ గ్రామాన రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ తెచ్చిన సిబ్బంది సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చార్లెస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అలుపెరగక కృషిచేసిన స్ఫూర్తి ప్రదాతగా, పోరుబాటలో పయనించిన రూపశిల్పి అని మనదేశానికి ప్రత్యేక సైన్యం ఉండాలని, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి, భారత జాతీయ సైన్యం ఏర్పాటు చేసి, భారత జాతీయ సైన్యాధినేతగా స్వాతంత్ర్య పోరాటం చేశారన్నారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించి, పోరాట నాయకుడిగా, రాజకీయ వేత్తగా, జాతీయ వాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా నిర్విరామంగా కృషి చేశారన్నారు, యువతకు దిశా నిర్దేశం, మార్గం గొప్ప మార్పుకునిదర్శనం, దేశ భవితకు మార్గదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లా సెక్రెటరీ పి.నాగరాణి, బీసీ చైర్మన్ కుల్లయప్ప, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ , హ్యూమన్ రైట్స్ జిల్లా జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ప్రసన్న, డబ్బు చంద్ర, రఫీక్, అఖిల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని దీవించండి

గడప గడపకు మన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...40 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్. బలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మరియపురం పరిధిలోని చౌటపల్లి రోడ్డు సూర్యా కాంప్లెక్స్ సమీపంలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. తొలుత సూర్యా కాంప్లెక్స్ వద్ద నుండి ప్రారంభించారు. 149 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 40 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొటర్ ఆర్ బాలస్వామి రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, ఇతర కార్పొరేటర్లు శ్రీరాంజన్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, ఐస్ క్రీం రవి, త్యాగరాజు, యువ నాయకులు ఉమైర్ నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సంపత్, మహిళా నాయకురాల్లు టివి సుబ్బమ్మ, నారాయణమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి పేరుకుపోయిన వేతన బకాయిలు

విశాలాంంధ్ర-బ్రహ్మంగారి మఠం: జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న జగనన్న క్లాప్ మిత్రలకు నెలల తరబడి వేతనాలు అందడం లేదని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థికసంఘం నిధులనుంచైన చెల్లించాలని, కలెక్టర్ కూడ దృష్టి పెట్టాలని, కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి దృష్టి పెట్టాలని స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ నాయకులు సమర్పించడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇటివల విడుదల చేసిన 15వ ఆర్థికసంఘం నిధులను తన ఖాతాలకు మళ్లించుకోవడంతో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిధులు అందుబాటులో ఉన్న పంచాయతీల్లో కొంతమేర వేతన బకాయిలు చెల్లించినప్పటికి అత్యధిక పంచాయతీల్లో 6నుంచి 10నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జగనన్నా స్వచ్ఛ సంకల్పం కింద గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న క్లాప్‌మిత్రుల పరిస్థితి దయనీయంగా మారిందని, 3ఏళ్ల నుంచి నెలకు రూ. 6వేల వేతనంతో పనిచేస్తున్నారని, అయినప్పటికి వీరికి ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించక పోవడంతో కష్టతరం అవుతుం దన్నారు. వేతన బకాయిల కోసం ఆందోళనలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని, జిల్లాలో కొన్ని మండలాల్లో నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో క్లాప్ మిత్రలు పారిశుద్ధ్య పనులు చేసేందుకు ఆసక్తి చూపడంలేదని, కొందరు ఇప్పటికే ప్రత్యామ్నాయ పనులు వెతుక్కుంటున్నారు.

పేదవారికి వైద్యం అందిచడమే జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-సిద్దవటం : గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు వైద్యం అందిచడమే జగనన్న ఆరోగ్య సరక్ష అని ఇన్చార్జి ఎంపీడీఓ పులిరామ్ సింగ్ తెలిపారు. సిద్దవటం మండలంలోని మాచుపల్లి గ్రామ సచివాలయం ఆవరణంలో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీఓ పులిరామ్ సింగ్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, ఆయా గ్రామాల్లోని వ్యాధి గ్రస్తులకు వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, సర్పంచ్ ప్రతినిధి మల్లు భాస్కర్ రెడ్డి, వైద్యులు డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ రంగలక్ష్మి, డాక్టర్ లక్ష్మీకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేహాన్ సీహెచ్‌ఓ షంషాద్ బేగం, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడానికే ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామీణ ప్రాంతంలోని యువత ప్రతిభను వెలికి తీయడం కోసమే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వైస్ యంపిపి మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో మంచి నైపుణ్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ శేఖర్ నాయక్, ఏ. ఓ. జాబిర్ అహమ్మద్, వై. కా. పా. జిల్లా బి సి. సెల్ కార్యదర్శి పరశురామ్, మండల జేసీఎస్ కన్వీనర్ వెంకట రెడ్డి, తదతరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలో మరెన్నో నిర్వహించుకుంటూ ఉన్నత పదవులను అలంకరించాలని జిల్లాకు చెందిన టీడీపీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి, సాయి నరసింహ రెడ్డి లు ఆకాంక్షించారు. మంగళవారం నారా లోకేష్ జన్మదిన సందర్బంగా టీడీపీ తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగు యువత పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి ఆవుల పవన్ రెడ్డి ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసే కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పుత్త లక్ష్మిరెడ్డి, పుత్త సాయి నరసింహారెడ్డిలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నారా లో కేష్ ఆ్యధ్వర్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు టీవీ కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, ఆర్ఎస్ బ్రదర్ వీర కుమార్ రెడ్డి, కొప్పర్తిసి జనార్ధన్ రెడ్డి, జి. నజీర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం అధ్యక్షుడు చెన్నూరు సుదర్శన్ రెడ్డి, వెంకటరమణ, జి.నాగేంద్ర, ఐటీడీపీ వై మణికంఠ, బిట్టి, ఆది, తిలక్, ఎం కె కాంత్, శివానంద యాదవ్, మదన్ యాదవ్, టిడిపి నాయకులు, కమలాపురం నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వీరబల్లి: వీరబల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి బాణా సంచా కాల్చి అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజలకు దొరికిన ఆణిముత్యం నారా లోకేష్ జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నిఅడ్డంకులు సృష్టించిన మొక్కఓని ధైర్యం తొ యువగలం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేశారు అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు నాయకులు అని కొనియాడారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా భరోసా ఇచ్చి ఆదుకుంటున్న యువనేత అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, వెంకటేష్ నాయుడు, అంజి, గిరి బాబు, కిషోర్, భాస్కర్,

రామచంద్ర, హరి జయచంద్రరెడ్డి ,శేఖర్, మురళీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలంఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి ఆఫీస్ నందు మంగళవారం కడప నగరం తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు బీదల స్వర్ణలత రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను సీనియర్ నాయకులు లక్ష్మీ రెడ్డి, అమీర్ బాబు, దుర్గాప్రసాద్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు నిర్మల, చిప్పగిరి మీనాక్షి, ఉమాదేవి, మల్లేశ్వరి, శ్రీదేవి, దేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చమర్తి ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట: కార్యకర్తలకు సోదరుడిగా, స్నేహితుడిగా, కుటుంబ సభ్యుడిగా, ఆపద్బాంధవుడిగా అండగా ఉంటూ అనునిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ యువకిశోరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 41వ పుట్టినరోజు సందర్భంగా తన క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజంపేట టీడీపీ పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు దాదాపు 300 మందికి పైగా పాల్గొని పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.అనంతరం టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో భారీ కేక్ కట్ చేసి మన ప్రియతమ నేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి జిల్లా అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమ కుమారి,రాజంపేట మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు,వీరబల్లి మండల పార్టీ అధ్యక్షుడు భాను గోపాల్ రాజు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాపనయ్య నాయుడు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,కూచివారిపల్లె సీనియర్ నాయకులు మల్లికార్జున నాయుడు, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,శవనవారి పల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు,మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి, భూషణయ్య నాయుడు,బీసీ నాయకులు జయరామ్ యాదవ్,సీనియర్ నాయకులు అమరేశ్వర్ రాజు,వీరబల్లి తెలుగుత నాయకులు సాయిరాజ్, మేడికొండు వెంకటేష్,నాగినేని దివాకర్,యువ నాయకులు పరుశురాం నాయుడు, కుమారి శివారెడ్డి,ఒంటిమిట్ట హరినాథ్ రెడ్డి,మోదుగుల నరసింహులు, బొడిచర్ల శ్రీనివాసులు,పోలు బుచ్చయ్యగారి పల్లి గంగిరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సీనియర్ నాయకులు జీ.విసుబ్బరాజు,యువ నాయకులు సూర్యనారాయణ రాజు,నాగేంద్ర తులసి, వినోద్ రెడ్డి,రామ్మోహన్ శంకర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పర్యాటకం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : పర్యాటకం' ఆనందమయ జీవితానికి ఆలంబన పేరుతో యునైటెడ్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇంటర్మీడియట్ బోర్డ్ రిటైర్డ్ జాయింట్ సెక్రటరీ, కవితా విద్యా సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు రచయిత అలపర్తి పిచ్చయ్య చౌదరి రచించిన 'పర్యాటకం' రూట్స్ అండ్ ఫ్రూట్స్ ఆఫ్ టూరిజం పుస్తకాన్ని ఈ నెల 24వ తేదీన ఆవిష్కరిస్తున్నట్లు రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన్ రాజు తెలిపారు.ఇంటాక్ (భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ) రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. విశిష్ట అతిథులుగా డా. ఎస్.కె.ఆర్.అండ్ ఎస్.కె.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.సలీం బాషా, ప్రభుత్వ పురుషుల కళాశాల, ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్, గౌరవ అతిథిగా ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పాలకమండలి సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. పుస్తక సమీక్షకులుగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య రానున్నారని చెప్పారు. పర్యాటక ప్రేమికులు, చరిత్రకారులు విద్యార్థులు అధ్యాపకులు హాజరుకావాలని ఆయన కోరారు.

తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువద్దాం:కస్తూరి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అద్వర్యంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దాం అని తెలుగుదేశం పార్టీ నాయకులు నగిరిపాటి సుబ్రమణ్యం (రిటైర్డ్ తహశీల్దార్), తనయరాలు మహిళా కార్యకర్త నగిరిపాటి రేవతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలు తిమ్మిశెట్టిపల్లి, పిట్టావాండ్లపల్లి, ఓబనపల్లి, వివి ఖండ్రిక, యానాదిపల్లి, వెంకటరెడ్డిపల్లి, మారోపల్లి, మాధవరంపోడు, బిల్లుపాటిపల్లి, ఉల్లగట్టుపోడు, తాడివారిపల్లి తదితర గ్రామాలలోని ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో పథకాలను వారి దృష్టికి తీసుకుపోయి చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోపెట్టాల్సిన ప్రధాన భాద్యత మన అందరిపైనా ఉందన్నారు.ఆంధ్రుల ఆరాధ్య దైవం అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల శ్రేయస్సు కోసం,పెద, బడుగు బలహీను వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి స్ఫూర్తి ప్రదాతగా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీకి జీవితాంతం పార్టీకి అండగా నిలబడి సేవ చేయాలన్న లక్ష్యంతో మీ అందరి ఆశీస్సులకోసం మీ ముందుకు వచ్చామన్నారు. ఎ గ్రామానికి వెళ్ళినా విశేష స్పందన లభించిందన్నారు. గ్రామాల పర్యటనా కార్యక్రమంలో టిడిపి నాయకులు తేనేపల్లి చిన్న,తాడి చిన్నయ్య, నగిరి మణి, నగిరిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల ప్రగతి తెలుగుదేశంతోనే సాధ్యం

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-కొండాపురం: జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బీసీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్షేత్రస్థాయిలో బీసీల సమస్యలు గుర్తించి వారి నుండే నాయకులను వెలికితీయడమే కార్యక్రమ ఉద్దేశం. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే బీసీల ప్రగతి సాధ్యం అని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందని పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీకి వారు వెన్నెముక లాంటి వారని, వారికి పార్టీ ప్రాముఖ్యత కల్పిస్తూ వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి నిత్యం పాటుపడిందన్నారు. తెలుగుదేశం హయాంలో బీసీల కోసం బీసీ కార్పోరేషన్‌లు ఏర్పాటుచేసి బీసీల్లోని అన్ని కులాలవారికి సబ్సిడీ రుణాలు, ఆదరణ పథకం కింద పనిముట్లు, పెళ్లికానుకలు వంటి ఎన్నో పథకాలు అమలుచేశామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కులాలకు వెన్నుపోటు పొడుస్తూ వారిని అణచివేయాలని ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 75మంది బీసీ నాయకులు హత్యకు గురికావడం, సుమారు 2500మంది దాడులకు గురికావడం, బీసీలపై అక్రమ కేసులు బణాయించడం జరిగిందని గుర్తుచేశారు. కావున తెలుగుదేశం పార్టీకి అందరు అండగా ఉండాలని పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెల్లాలని కోరారు. భవిశ్యత్తుకు గ్యారెంటీలో బాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్నివిధాల అండగా ఉండాలని పార్టీ నిర్ణయించడం జరిగిందని చట్టం గురించి ప్రజలకు అవగాహణ కల్పించాలని కోరారు. అనంతరం పార్టీ కార్యాలయం నందు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సంధర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం మండలంలోని సంకేపల్లి గ్రామంలో గుర్రప్ప ఆధ్వర్యంలో సుమారు 50కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, రాంప్రసాద్‌రెడ్డి, బాలనాగిరెడ్డి, పెద్దిరాజు, విష్ణుప్రసాద్, నరసింహాచారి, ఎంపీటీసీ రామమునిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు 4వ డివిజన్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ నూర్‌బాష పేర్కొన్నారు. మంగళవారం 4వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్యంపై స్థానిక బొల్లవరం వద్ద పారిశుద్ధ్య కార్మికులతో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా శానిటరీ ఇన్స్‌పెక్టర్ నూర్‌బాష మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ లక్ష్మిదేవి, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి సూచనల మేరకు ప్రజల మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా ముందడుగు వేస్తున్నారని, అందులో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఆదేశాలను పాటిస్తూ తన వార్డులోని అన్ని వీధులలో పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు.

బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల పట్టణం మంగళవారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో బాబు షూరిటీ- భవిష్యత్ కు. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంకాలమ్మ గుడి వీధి, గంట మస్తాన్ వీధి మీదుగా బెతేల్ చర్చి వీధి వరకు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెందుల లో తెలుగు దేశం పార్టీని గెలిపించాలని పులివెందుల ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆయన సతీమణి మారెడ్డి లత రెడ్డి, మున్సిపాలిటీ టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆయా మండల ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -సుండుపల్లె : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సమస్యలపై సర్వసభ్య సమావేశాన్ని మండల ఎంపీపీ మూడే రాజమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామచంద్ర మాట్లాడుతూ మండల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. యువతకు అనేక సబ్సిడీలు ద్వారా లబ్ధి పొందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని పంచాయతీకి వచ్చే నిధులను ఏం చేస్తున్నారని ప్రశ్నించగా స్పెషల్ గ్రాండ్ ను మంజూరు చేయించి మండల అభివృద్ధి చేయొచ్చు అన్నారు. అలాగే సర్పంచ్ రామా జయచంద్ర చిన్నగొల్లపల్లి పంచాయతీలో నీటి సమస్య ఉందని బోరు వెయ్యాల్సి ఉంటుందని 900 అడుగులు బోర్ వేసిన నీరు సరిగా పడలేదని తెలపడంతో వెనక బోర్ వేసేందుకు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ జే ఈ ప్రసాద్ కి సూచించారు. సర్పంచులు ఎంపీటీసీలు కొన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోకేష్ మరిన్ని పదవులు చేపట్టాలి

విశాలాంధ్ర-గాలివీడు: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మరిన్ని పదవులు చేపట్టాలని మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి కొనియాడారు.మంగళవారం లోకేష్ జన్మదిన పురస్కరించుకొని గాలివీడు మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలను ప్రత్యేకంగా తెలుసుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసినటువంటి వ్యక్తి అని కొనియాడారు.త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడని తెలిపారు. అనంతరం మిట్టపల్లి వెంకటరమణారెడ్డి అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చేయడం లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు చిన్నపరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు రెడ్డి అప్ప రెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ వర్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు డాక్టర్ రామచంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగేశ్వరరావు, రాఘవులు, వీరారెడ్డి, బండి అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్రిటీష్ వారిని గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-బద్వేల్ : బ్రిటిష్ వారి గుండెల్లో భయాందో ళనలు రేకెత్తించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని బద్వేల్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి అన్నారు. మంగళవారం నాడు బద్వేల్ పెన్షన్ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ నూట ఇరవై ఏడవ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, అసోసియేషన్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య, గౌరవ సలహాదారులు పుల్లమ్మ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముండ్లపాటి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, ప్రసాద్, శ్రీరాములు, సుబ్బరాయుడు, నరసరాజు పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటంకు ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, రానున్న ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మద్దూరు వెంకట్రామిరెడ్డి, అన్నారెడ్డి, అక్కులుగారి విజయ్, నల్లగారి భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌భాష హరినాథ్‌రెడ్డి, జోగిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

డాక్టర్ ఇసి గంగిరెడ్డికి ఘన నివాళులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో డాక్టర్ ఇసి గంగిరెడ్డికి సుగుణమ్మ, కుమార్తె వైయస్ భారతి, కుమారుడు దినేష్ రెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం ఘన నివాళులు అర్పించారు. ఆయన 75వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్ ప్రతాపరెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇంచార్జి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ హాఫీజుల్లా,కౌన్సిలర్ కిషోర్,వైఎస్ఆర్‌పి జమ్ములమడుగు నాయకులు రిషికేశ్వర్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవింగ్ పై ఏకాగ్రత ఎంతో అవసరం

విశాలాంధ్ర- పులివెందుల: డ్రైవింగ్ పై ప్రతి ఒక్కరికి ఏకాగ్రత ఎంతో అవసరమని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో జాతీయ భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం భద్రత మాసోత్సవాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే డ్రైవర్ యూనిఫామ్ ధరించాలన్నారు, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరం అన్నారు, అధికలోడు ప్రయాణం మరింత ప్రమాదకరమన్నారు, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నియమ నిబంధనల గురించి డ్రైవర్లకు మరింత లోతైన అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆరోగ్య స్వామి, ఎన్ సి సి, స్కౌట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గేదెను తప్పించబోయి బావిలో పడ్డ ఆటో

విశాలాంధ్ర - వల్లూరు : కడప తాడిపత్రి జాతీయ దారి వల్లూరు మండల పరిధిలోని తోళ్లగంగన్న పల్లె వద్ద మంగళవారం ఆటో అదుపుతప్పి బావిలో పడింది. వల్లూరు నుండి కడపకు వెళు తున్న ఆటో తోల గంగనపల్లి వద్ద ఎదురుగా వస్తున్న గేదెను తప్పించబోయి ఆటో రహదారి పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈఘ ప్రమాదంలో డ్రైవరుతో పాటు ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు.

రాజకీయ అజ్ఞాని పొట్టిపాటి చంద్ర

విశాలాంధ్ర - చెన్నూరు : రాజకీయంలో అనుభవం ఉన్న కమలాపురం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొట్టిపాటి చంద్ర అతను ఓ రాజకీయ అజ్ఞాని అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం చెన్నూరులోని ఎంపీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు పలు పత్రికలలో ఎమ్మెల్యే పై ఆయన విమర్శించడం జరిగిందని అందుకుగాను ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మనుగడ లేని పార్టీ కాంగ్రెస్ అని మా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అన్నాడని అందుకుగాను ఆయనకు డిపాజిట్ రాదని రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ అని చెప్పడం మంచిది కాదన్నారు. రాజకీయంలో పార్టీలు మారుతుడడం సహజమని, మా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అన్యాయం జరిగిందన్న కారణంతో ముఖ్యమంత్రి పదవిని కూడా వద్దని పక్కకు వచ్చి సొంత పార్టీని స్థాపించి తొమ్మిది సంవత్సరాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత ఆయన ముఖ్యమంత్రి కావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి మేనమామ అయిన మా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కూడా జగన్ వెంట నడవడం జరిగిందని పేర్కొన్నారు. నీవు కూడా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున కమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పై గెలిస్తే మేము మా కుటుంబం చెన్నూరు వదిలి వెళ్ళిపోతా మన్నారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీకు లేదని ఆయన హితవు పలికారు. నీవు స్థాయిని మరిచి మాట్లాడుతున్నావని, టీ బంకులు కాడ మాట్లాడితే చెల్లుతుందని మీడియాతో సమావేశాలు పెట్టి మాట్లాడడం చెల్లదన్నారు. ఈ సమావేశంలో టీఎన్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబు నాయుడు తనయుడు మాజీమంత్రి రాష్ట్ర రథసారథి నారా లోకేష్ 41 వ జన్మదిన వేడుకలు మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు, మాచినేని విశ్వేశ్వరనాయుడు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. కేక్ కట్ కార్యకర్తలకు పంచిపెట్టారు. 2024 లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యం అని తెలుగు తమ్ముళ్లు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో గడికోట సుబ్బరాయుడు, పులెల రమేష్ బాబు, కొమ్మా శివ, పోకల మణి, చప్పిడి రమేష్ బాబు, ముక్కర శంకరయ్య, పోగూరు శివయ్య, తులసి వెంకటేశ్వర్లు, బాలు ఇందిరమ్మ, దుద్యాల అనితదీప్తి, నగిరిపాటి రేవతి, నగిరిపాటి సుబ్రమణ్యం, కటికం సునీత, చిన్న, తిమ్మిశెట్టిపల్లి మణి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వల్లూరు : మండల కేంద్రంలోని కడప తాడిపత్రి జాతీయ రహదారి వద్ద ఉన్న టిడిపి కార్యాలయంలో మంగళవారం మండల టిడిపి యువ నాయకుడు పుత్త లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి కేక్ కోసి నారా లోకేష్ కు జన్మదిన వేడుకలు తెలిపారు. అనంతరం వల్లూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గడికోట సుధాకర్ రెడ్డి, తాడి గోట్ల రాఘవరెడ్డి, సాయి నరసింహారెడ్డి, రామ సుబ్బారెడ్డి , నాగేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, చిట్టిబాబు, మదనమోహన్ రెడ్డి, వెంకట సుబ్బరాయుడు, సర్దార్ హుస్సేన్, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-రాజంపేట : క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. జాతీయస్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ -2 పరీక్షల్లో ఆర్ఎస్ రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాలలోనూ 179 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, వీరులో పదిమంది విద్యార్థులు నగదు బహుమతి, మిగిలిన విద్యార్థులు బంగారు పతకాలు, సర్టిఫికెట్లు అందుకున్నట్లు సుధాకర్ రెడ్డి వివరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రమణయ్య, జోనల్ కోఆర్డినేటర్ కుటుంబరావు,అకడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ అనూష, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి భాయి, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-లింగాల: ఆహార ఉత్పత్తుల పరిశోధ నలపై విద్యార్థులు దృష్టి సారించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ అన్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు చేపట్టిన వారం రోజులపాటు వివిధ రకాల సామాజిక సేవలు మంగళవారం ఘనంగా ముగిశాయి.ముఖ్య అతిథి ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ అరటి పొడి మొదలగు ఉత్పత్తులు గురించి ఆలోచన చేయాలనీ కళాశాల వారిని కోరారు. డాక్టర్ నివేదిత మాట్లాడుతూ ఏడు రోజుల పాటు జరిగిన కార్యక్రమాలు క్లుప్తంగా వివరించారు. అసోసియేట్ డీన్ బేగ్ మాట్లాడుతూ ఈ ఏడు రోజుల కార్యక్రమం విజయవంతం చేసినందుకు గ్రామస్థులకు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక అతిథి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ చదువుతో పాటు సేవాభావం అలవర్చుకోవాలని, పిల్లలని తల్లితండ్రులు క్రమశిక్షణతో పెంచాలని, మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని అన్నారు. ప్రత్యేక మండల విద్యాశాఖధికారి నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవ చేసినందుకు జరిగిన కార్యక్రమాలు తెలుసుకొని అభినందనలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ ప్రత్యేక శిబిర కార్యక్రమాలు బాగా చేసారని సభలో తమ అభిప్రాయాలు తెలిపారు. కార్యక్రమం చివరిలో ఎన్ ఎస్ ఎస్ అధికారి నజ్మా మాట్లాడుతూ కార్యక్రమంలో భాగమైన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా ఇప్పట్ల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం జరిగిన యోగా కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, యోగా గురువు నాగరాజు, అసిస్టెంట్ విద్యేసి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు కొందరు గ్రామస్థుల చేత యోగ ఆసనాలు చేయించారు. రోజు ఆసనాలు చేయటం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారులైన నజ్మా మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, కుమారి పావన దీప్తి, ఎన్.వి సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి మరియు నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంతర్జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ క్రీడకు ఎంపికైన కడప జిల్లాకు చెందిన దేరంగుల దేవేంద్రకు కడప జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ అభినందనలు తెలిపి ఆర్థిక సహాయం అందచేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన దేవేంద్రను అసోసియేషన్ సభ్యులతో పాటు జిల్లా సెక్రెటరీ అనీల్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు శివారెడ్డి అభినందనలు తెలిపారు.

మీట్స్‌లో రక్తదాన శిబిరం కంటి పరీక్షలు

విశాలాంధ్ర - మదనపల్లె : ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లెలో మదనపల్లె, లైన్స్ క్లబ్ ఆద్వర్యం లో రక్త దాన శిభిరం కంటి పరీక్షల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యెన్. ద్వారకనాథ్, డైరెక్టర్ - ఆర్ ఆర్ ఆర్ అకాడమీ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రక్త దానము చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసరం అన్నారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానం. ఇదొక నిస్వార్థమైన చర్య, సమాజం లోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా. రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలి. అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. గణాంకాల ప్రకారం. మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం అవుతుంది. కానీ అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తున్నారు. ఇందుకు కారణాలు చాలా ఉండొచ్చు, అయితే కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చు అనే భయంతో వెనకడుగు వేస్తున్నారు. వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తి తో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. సుమారు 120 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమము లో భాస్కరా చారి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్, గౌతమ్ రెడ్డి, పీ.ఆర్.ఓ, లైన్స్ క్లబ్, మదనపల్లె, మహేష్ లైన్స్ మెంబెర్, డాక్టర్ నివేదిత, డాక్టర్ అమరావతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ తులసి రామ్ నాయుడు, డాక్టర్ చెన్నయ్య, యెన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నల్లారి

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు యువగళం యువనేత, టీడీపీ భవిష్యత్తు ఆశాకిరణం నారా లోకేష్ పుట్టినరోజు సం దర్భంగా, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియో జకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.తాతగారి ఆశయాల సాధనే లక్ష్యంగా,తండ్రికి తగ్గ తనయుడిగా యువతరానికి మార్గ నిర్దేశకుడుగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

జిల్లా ఆసుపత్రిలో పురిటి బిడ్డ మృతి

విశాలాంధ్ర-మదనపల్లి : వైద్యుల నిర్లక్ష్యానికి మొదటి కాన్పులోనే ఓ తల్లి తన పండింటి మగ బిడ్డను పోగొట్టుకుంది. మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో పురిటి బిడ్డ మృతి చెందడం తీవ్ర కలకలం రేపు తోంది.. వివరాలు.. బి. కొత్త కోట మండలం, బీరంగి పంచాయతీ, జరప్పల్లికి చెందిన నరేష్ భార్య అలివేలు ప్రసవ నొప్పులతో 108 వాహణంలో సోమవారం అర్ధరాత్రి మదనపల్లి జిల్లా ఆసుపత్రికి వచ్చింది. డాక్టర్లు పరీక్షించి మెటర్నటీ వార్డులో అడ్మిట్ చేశారు. వైద్యులు ఆమెకు ఎలాంటి స్కానింగ్ లు చేయకుండానే వైద్యం అందించడంతో మంగళవారం వేకువ జామున అలివేలుకు ప్రసవం చేయడంతో మగ బిడ్డ జన్మించి మృతి చెందింది.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి : కుటుంబ కలహాలతో ఓ వివాహిత విషం తాగి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన జరిగింది. ఎకురప్పల్లికి చెందిన గిరి భార్య జి. లీలావతి (46) మంగళవారం వేకువ జామున భర్తతో గొడవపడి మనస్థాపం చెందింది. ఇంట్లో ఉన్న పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా,108 వాహణంలో మదనపల్లి ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్సలు అందించిన ఆమె మృతి చెందింది.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో దొమ్మలపాటి

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లి నియోజకవర్గ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం సారథి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని దొమ్మలపాటి రమేష్ అన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి సాగనంపితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ఈ నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వెనకపడిందన్నారు. మరియు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. అదేవిధంగామదనపల్లె పట్టణంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘనంగా నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు స్థానిక నిమ్మనపల్లి రోడ్డు సర్కిల్లో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ బాబు ఆదర్శప్రాయుడని భవిష్యత్తులో మంచి నాయకుడిగా రాణిస్తాడని ముఖ్యమంత్రి అవుతాడని ఎంతో పట్టుదలతో పాదయాత్ర చేసి తానేమిటో నిరూపించుకున్నాడన్నారు. తిరుపతిలోని శ్రీ సిటీలో అనేక ఎలక్ట్రానిక్ పరిశ్రమలను స్థాపించిన ఘనత లోకేష్ బాబుకి దక్కుతుందని రాజకీయంగా ఎన్నో అవమానాలను అవహేళన ఎదుర్కొన్నాడని తన రూపాన్ని మార్చుకుని తనని హేళన చేసిన వారికి సవాల్ విసిరాడన్నారు. ఎన్ని వేల కిలోమీటర్లు నడుస్తాడా అన్నవారికి సమాధానం చెప్పాడన్నారు. భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్ ఖాదర్ ఖాన్, ఎస్.ఏ మస్తాన్, రాటకొండ మధుబాబు,బద్దెల రాజన్న వంటి కొండ రెడ్డప్ప రామచంద్ర నాయుడు విజయమ్మ ,గండికోటగణేష్, విద్యాసాగర్, రామమూర్తి ,నాగరాజా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించండి

విశాలాంధ్ర-మదనపల్లి :యువతతోనే మార్పు సాధ్యమని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య అన్నారు.రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన విద్యార్థులను కోరారు. ఏపీ ప్రభుత్వం రవాణా శాఖ ఆదేశాల మేరకు 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాన్ని గోల్డెన్ వ్యాలీ కళాశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జనవరి 20 నుండి 19 ఫిబ్రవరి వరకు జరగనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య, ముదివేడు ఎస్ ఐ మల్లికార్జున్ రెడ్డి, లు హాజరయ్యారు. వారికి గోల్డెన్ వ్యాలీ కళాశాల కరస్పాండెంట్ యన్ వి రమణారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య గత 35 ఏళ్లగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు జరుపుకుంటున్నాం. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చన్నారు. ముఖ్యంగా యువ శక్తి ద్వారా సామాజిక మార్పు అనే కార్యక్రమాన్ని యువత ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి. వాహనాల్లో ఇద్దరుని మించి డ్రైవింగ్ చేయరాదు. ప్రాణం చాలా విలువైనది అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నెమ్మదిగా డ్రైవింగ్ చేయాలని ఆయన కోరారు. అనంతరం ముదివేడు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు లా అండ్ ఆర్డర్ గురించి చక్కగా వివరించారు. న్యాయవాది బాల జ్యోతి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం, ప్రమాదాలు జరగడం వల్ల పడే శిక్షల గురించి ఆమె విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. గోల్డెన్ వ్యాలీ కళాశాల కరస్పాండెంట్ ఎన్వి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రాణం చాలా విలువైందన్నారు. ఒక్కసారి పోతే మళ్ళీ తిరిగి రాదు. ప్రమాదం వల్ల కుటుంబంలో ఒకరు దూరమైన కుటుంబమంతా రోడ్డున పడే ప్రమాదం ఉంది. విద్యార్థుల చేత మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 27 వరకు ఆడుదాం ఆంధ్రా -ఎంపీడీఓ మురళీ

విశాలాంధ్ర - పీలేరు : నేటి నుండి 27 వరకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో క్రీడా రంగంలో పోటీల నిర్వహణ జరుగుతుందని -ఎంపీడీఓ మురళీ మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాటలాడుతు ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలలో విజేత లైన జట్లు కు పీలేరు నియోజక వర్గ స్థాయి పోటీలు 24 ఉదయం 9.00 గంటల నుండి 27 వరకు స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు జరుగునని తెలిపారు. పీలేరు జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు ఆడుదాం ఆంధ్రాలో పీలేరు నియోజక వర్గ స్థాయి పోటీల నిర్వహణ (క్రికెట్, వాలీబాల్, కబాడి, ఖో-ఖో, బ్యాట్మెంటన్) ప్రారంభింపబడునని తెలిపారు.

బీసీ కమిషన్ మెంబర్ గా జన్నే శేషాచలపతినాయుడు

విశాలాంధ్ర-మదనపల్లె రురల్ : ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ మెంబర్ గా మదనపల్లె రూరల్ సవరంవారిపల్లెకు చెందిన జన్నే శేషాచలపతినాయుడు నియమితులయ్యారు. ఏపీ బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మంగళవారం విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో... హైకోర్టు మాజీ జస్టిస్.ఏ.శంకరనారాయణను బీసీ కమిషన్ చైర్ పర్సన్ గా నియమిస్తూ...డాక్టర్.ఎన్.మారేశ్వరరావు, జన్నేశేషాచలపతి, కుందుర్తి గురవాచారిలను బీసీ కమిషన్ సభ్యులుగా నియమించారు. బ్యాక్ వర్డ్ క్లాసెస్ యాక్ట్-2019 ప్రకారం ఉత్తర్వులు వెలువడిన తేదీ నుంచి మూడేళ్లపాటు సభ్యులు పదవిలో కొనసాగుతారని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము ఉత్తర్వులు జారీచేశారు. బీసీ కమ్యూనిటీ పాల ఏకరి కులానికి చెందిన తనను బీసీ కమిషన్ మెంబర్ పదవికి ఎంపిక చేసినందుకు సీఎంకు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డిమిథున్ రెడ్డిలకు, జన్నేశేషాచలపతినాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పల్లెలో వైద్యం ప్రగతికి చేరువ-జిల్లా పరిశీలకులు డా. ఉషశ్రీ

విశాలాంధ్ర-పీలేరు :పల్లె ప్రజలకు అందుతున్న ఆధునిక వైద్యవిదానాలు ప్రజలందరికీ తెలిసేలా చేసే బాధ్యత మనందరిదీ అని జిల్లా వ్యాధినిరోధక టీకాల నిర్వహణ మరియు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ప్రత్యేక పరిశీలకుల డాక్టర్ ఉషశ్రీ అన్నార మంగళవారం పి.హెచ్.సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యములో ,గూడరేవుపల్లెలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమాన్ని డిఐఓ డాక్టర్ ఉషశ్రీ పరిశీలించి సంభదిత అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈసందర్బంగా ఉషశ్రీ తెలియజేస్తూ ప్రతి ఆరోగ్య సమస్యకు పరిస్కారం జగనన్న ఆరోగ్య సురక్ష 2. ఈ విషయం గ్రామీణులకు మీ ద్వారా తెలియాలని అన్నారు.కార్యక్రమంలో 314 మందిని వివిధ ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించగా,ఇద్దరినీ మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ కంటి వైద్య నిపుణులు, డాక్టర్ హరీష్ రెడ్డి జనరల్ మెడిసిన్, దీప కంటి వైద్య సహాయకులు, క్షేత్ర స్థాయి ఆరోగ్య మరియు సచివాలయ పర్యవేక్షణ అధికారులు, ఏ.యన్.యం లు,సి.హెచ్.ఓ లు,ఆశా కార్యకర్తలు,వాలంటిరీలు,ఈ కార్యక్రమంలో వారి సేవలను అందించి కార్యక్రమం జయప్రదం చేశారు.

గూడ రేవు పల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

విశాలాంధ్ర -పీలేరు :గూడ రేవు పల్లి సచివాలయంలో, జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు డిస్ట్రిక్ట్ ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ జి. ఉష శ్రీ,జనరల్ మెడిసిన్ డాక్టర్ హరీష్ రెడ్డి , కంటి డాక్టర్ శ్రీనివాస నాయక్ , కంటి అసిస్టంట్ దీప , తలపుల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ రెడ్డి పీలేరు ఎంపిడిఓ డాక్టర్ మురళీ మోహన్ రెడ్డి , ఎంపీ హెచ్ ఈ ఓ శ్రీనివాసులు గ,ఎంపీ హెచ్ ఎస్ కృష్ణయ్య ఆరోగ్య శ్రీ టీం లీడర్ రవి కుమార్ గారు, గూడ రేవు పల్లి సర్పంచ్ దండు జగన్ మోహన్ రెడ్డి జాండ్ల సర్పంచ్ నీలిమ, ఎంపీటీసి కృష్ణమ్మ పంచాయతి కార్యదర్శి డి. మైసర్, సచి వాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది,వాలంటీర్స్ పాల్గొన్నారు.ఈ క్యాంప్ కార్య్రమానికి 314 ఔట్ పేషెంట్ లు పాల్గొన్నారు,25 లక్షల ఉచిత వైద్య సేవలు పొందుటకు అవకాశం గల 311 ఆరోగ్య శ్రీ కార్డ్స్ పంపిణీ చేశారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-పీలేరు :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగంపల్లి నందు సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంధరం XOSS మాట్లాడుతూ దేశానికి ఆదర్శం సుభాష్ చంద్రబోస్ ఆద్య అని తెలిపారు. అదే విధంగా 1938 లో భారత జాతీయ కాంగ్రెస్ కు ప్రదాన కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది అని, జిజాద్ హిందుబాజ్ అనే భారత స్వతంత్ర ఫైనాన్ని ఏర్పాటు చేసి బ్రిటీష్ వారికి మరిరుుంగా పోరాటం చేశారని, అలాగే హిట్లర్ లాంటి నాయకులు, జపాన్, సింగపూర్ వంటి దేశాల మద్దతు కూడగట్టుకొని పో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను ఏర్పాటు చేసి పోరా టాన్ని సాగించారు.ఈయనను ఆదర్శంగా తీసుకొని కోసం క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత దేశంప్రధానోపాధ్యాయులు కోరారు విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు దే. రేణుక, షరీష్, తిడి వెంటకటరమణ, టీ . వెంకటరమణ, రామమూర్తి, రమణయ్య,, ఆనందరాజు, శఅశోక్, ఫారూక్ ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి. బహుమతులు ప్రదానం చేశారు.

రూటా డైరీ ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ (రూట ఏపి) డైరీ ఉప ముఖ్యమంత్రి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా, రూట డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్ సాహెబ్, రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్‌లు కడప నగరంలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా మాట్లాడుతూ రూట డైరి ఎంతో ఆకర్షణీయంగా, ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారంతో కూడినదనీ, రూట గత నాలుగు దశాబ్దాలుగా రాష్ట్రంలో ఉర్దూ మీడియం విద్యా సంస్థల పరిరక్షణకు, అభివృద్ధికి కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న డీఎస్సీలో ఉర్దూ మీడియం ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాను పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ ముఖ్‌సిత్ ఖాన్, డైరీ కమిటీ కో చైర్మన్ సయ్యద్ సిరాజుద్దీన్, రూట రాష్ట్ర నాయకులు సత్తార్ ఫైజి, ముహమ్మద్ అయ్యుబ్, అఫ్జల్ బాషా, ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముహమ్మద్ ఇర్షాద్ , జాకిర్, మాజీ కార్పొరేటర్ జమాల్ వలీ, జుబేర్, నగర శాఖ కార్యదర్శి హిఫాజతుల్లా, అర్షద్, అధ్యాపకులు సికిందర్, ఖాజ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జోన్-4 పరిధిలో కౌన్సెలింగ్

విశాలాంధ్ర -కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో హెడ్ నర్సుల నుంచి గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా పదోన్నతి పొందరన్నారు. ఈ కౌన్సెలింగ్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్న కుమారి అధ్వర్యంలో ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ(రీజనల్) కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగింది. రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి మంగళవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్‌లు గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వై. అతావుళ్ళ,బత్తినయ్య, వనిషా,రవికుమార్, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మేకల ఖాదర్ బాషాను పరామర్శించిన ఆకేపాటి

విశాలాంధ్ర -సుండుపల్లె : ఇటీవల ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సుండుపల్లె మైనారిటీ నాయకులు మేకల ఖాదర్ భాషను మంగళవారం ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,రాజంపేట నియోజకవర్గ నాయకులు, యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్ర మంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాయచోటి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులతో కలిసి ఆయన సహ పంక్తి భోజనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన పేదలకు అండగా నిలిచే పార్టీ అన్నారు. చివర దశలో ఉన్న వృద్ధులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టినది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. వృద్ధుల పట్ల పిల్లలు ప్రేమ కలిగి ఉండాలని అన్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం చాలా సంతోషదాయకంగా ఉందని ఆయన అన్నారు. ఎవరైనా వృద్ధుల పట్ల ప్రేమ అనురాగం చూపించాలని తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యం

విశాలాంధ్ర-రామాపురం : బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాజంపేట టిడిపి పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషాలు అన్నారు. రాయచోటి టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి స్వగృహంలో మంగళవారం టిడిపి బీసీ జయహో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బీసీలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించారని వారు కొనియాడారు, అనంతరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం బీసీలకు చేసింది శూన్యమని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది బీసీ నాయకులు పైన దాడులు చేసి వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని చిత్రహింసలకు గురి చేశారని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి బీసీలు అండగా ఉండారనీ త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో కూడా టిడిపికి అండగా ఉండి అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు దివ్య కుమార్ రెడ్డి, రాయచోటి టిడిపి బీసీ అధ్యక్షులు వాసు, రామాపురం మండల క్లస్టర్ ఇంచార్జ్ చింత పిచ్చల రామకృష్ణ గౌడ్, మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా, టిడిపి నాయకులు భవనం వెంకటరామిరెడ్డి, సురేంద్ర, హరి ప్రసాద్, రామాపురం తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు అజం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'లోకేష్' జన్మదిన వేడుకలు

తమ్ముళ్లలో పొడచూపిన విభేదాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ శ్రేణులు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అయితే ఒకే వేదికపై రెండు భారీ కేకులు దర్శనం ఇవ్వడం కొంతమంది పార్టీ కార్యకర్తలు కార్యాలయం బయటి నుంచే వెనుతిరగడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయంలో వేడుకను జరిపేందుకు వీలుగా మండల పార్టీ బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి కేక్‌ను తేగా తాజాగా పార్టీలో చేరిన గంగవరం శేఖర్‌రెడ్డి సైతం మరో కేక్‌తో హాజరుకావడం జరిగింది. వీరిరువురు తమ తమ కేక్‌లను కట్ చేయడం జరిగింది. కొంతమందిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడంతో తొలి నుండి పార్టీ కార్యకర్తలుగా గుర్తింపు పొందినవారు మనస్తాపానికి గురయ్యారు. పార్టీలో బాధ్యత గల వారు ఇలాంటి వేడుకలను ప్రణాళిక ప్రకారం నిర్వహించాల్సి ఉంది. అలాకాకుండా ఎవరికి వారు యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తే పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లే ప్రమాదం లేకపోలేదని ఆ పార్టీ సానుభూతిపరులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీలో సమన్వయ లోపం నష్టదాయకంగా మారే ప్రమాదం ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి నాయకత్వం క్షేత్రస్థాయి వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలుగు తమ్ముళ్లు సూచిస్తున్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలలో పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో పట్టణ జీవనోపాధి నిరాశ్రయుల ప్రేమాలయం రిమ్స్ వద్ద ఇంద్రానగర్ లో పద్మావతి వృద్ధాశ్రమం లలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కడపజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు,బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు కత్తి రవీంద్ర, పరిటాల వెంకటరమణల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కడప అసెంబ్లీ ఇంచార్జ్ మాధవి రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి నిరాశ్రులకు పంచిపెట్టారు. అనంతరం నిరాశలీలకు అన్నదాన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా కత్తి రవీంద్ర, పరిటాల రమణలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమన్నారు. అలాగే వైసీపీ చేస్తున్న అరాచకాలు భూదందాలు చూసి విసికిపోయి చంద్రబాబు సీఎం అయితేనే ఈ రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఇప్పటికైనా అందరూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు చూసి నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, రవి శంకర్ రెడ్డి, పుత్త వెంకటసుబ్బారెడ్డి, జిలాన్ భాష, టిడిపి నాయకులు రెడ్డయ్య యాదవ్, టీడీపీ మహిళ నాయకురాలు మాలినబీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

కబ్జా దారులను అరెస్టు చేయాలని ధర్నా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం ఎస్.ఉప్పరపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని ఎస్.కొత్తపల్లి ఎస్టీ కాలనీని దౌర్జన్యంగా ఆక్రమించిన కబ్జాదారుడు చంద్రయ్య ను వెంటనే అరెస్టు చేయించి స్థానిక గిరిజనులకు న్యాయం చేయాలని సిపిఐ అధ్వర్యంలో మంగళవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ గిరిజన కాలనీ వాసులు 50 సంవత్సరాలుగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పరుచుకుని రోజూ కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారన్నారు.చంద్రయ్య భూ కబ్జా దారుడు అమాయక గిరిజనులపై దౌర్జన్యం చేస్తూ కాలనీని ఆక్రమించి పోల్స్ నాటి ఫెన్సింగ్ తీశాడని డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి కు వినతిపత్రం అందజేసి వివరించారు.ఎస్.కొత్తపల్లి గిరిజనులకు న్యాయం చేయకపోతే తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు చేపడతామన్నారు.సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ,నాగేశ్వరరావు,తేజ,గిరిజన మహిళలు తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి మృతి తీరని లోటు:ఆకేపాటి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల పరిధిలోని జి రెడ్డివారిపల్లి పంచాయతీ జి. రెడ్డివారిపల్లెకు చెందిన వైసీపీ నాయకులు యన్.సుబ్బారెడ్డి (65) మృతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి శ్వాస విడిచినట్లు తెలిపారు. యన్ సుబ్బారెడ్డి మృతి వైసీపీకి తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రహీం భాష, మహేశ్వర్ రెడ్డి,సూరితో పాటు పార్టీలకుతీతంగా నాయకులు, మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఘన నివాళులు అర్పించారు.

వైఎస్ఆర్ ఆసరాతో పొదుపు సంఘాల మహిళలకు బాసట

జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "వైఎస్ఆర్ ఆసరా" పథకం లక్షలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాలకు బాసటగా నిలిచిందని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుండి 4వ విడత "వైఎస్సార్ ఆసరా" పథకం ఆర్థిక సాయం మొత్తాన్ని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ల్యాప్ టాప్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, రాష్ట్ర పీఆర్అండ్ ఆర్డీ సలహాదారు నాగార్జున రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు గజ్జల వెంకట లక్ష్మీలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. 4వ విడత "వైఎస్ఆర్ ఆసరా" పథకం ద్వారా జిల్లాలోని 30,635 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,97,036 మంది మహిళలకు మంజూరైన రూ.256.27 కోట్ల మెగా చెక్కును.. జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి హాజరైన అతిథులతో కలిసి.. లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. "వైఎస్ఆర్ ఆసరా" ద్వారా అందించే ఆర్థిక సాయం స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ఈ సాయం పొదుపు సంఘాల మహిళల జీవనోపాధికి బాటలు వేసి.. వారి ఆర్థిక ప్రగతికి ఆసరాగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా, డిఆర్డీఏ పిడిలు సురేష్ రెడ్డి, ఆనంద్ నాయక్, జిఎస్ డబ్ల్యు ఎస్ జిల్లా ఇంచార్జి వెంకట సుబ్బయ్య, సంబందిత శాఖల అధికారులు, మహిళా సంఘాల లబ్దిదారులు తదితరులు హాజరయ్యారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప ఎన్ఎస్ఎస్ విభాగం వారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి ఉత్సవం పరాక్రమ్ దివస్‌ను కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్రను పోషించారని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు నేతాజీని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓలు శివరామకృష్ణ, డాక్టర్ అంకాల నాగరాజు, డాక్టర్ లీలా వర్ధిని, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, చరిత్ర అధ్యాపకురాలు శివ పార్వతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్

లక్కీ బంపర్ డ్రాలో గెలుపొందిన ఇద్దరికి కార్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనవరి నెల నూతన సంవత్సరం సంక్రాంతి పండుగలా సంబరాల సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో వారం వారం లక్కీ బంపర్డ్రాలు తీయడం జరిగిందని షాపింగ్ మాల్ మేనేజర్ కృష్ణారెడ్డి తెలిపారు సంక్రాంతి పండుగ నుండి షాపింగ్ మాల్లో కొన్నవారు లక్కీ బంపర్ డ్రా లను ఆదివారం రాత్రి కడప ఆర్డీవో మధుసూదన్ రావు, ఎమ్మార్వో శివరాం రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బంపర్ డ్రాలో గెలుపొందిన సుధాకర్ బాబు, జి. వెంకట శివారెడ్డిలకు కార్లు అందజేశారు. అనంతరం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కడప నగరంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ను నగర ప్రజలు ఆదరణ చూపారని తెలిపారు. ఇలాంటి ఆదరణ మునుముందు చూపాలని ఈ లక్కీ డ్రాలో పాల్గొన్న వారికి అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ముఖ్యంగా గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ ఇద్దరుతో పాటు 40 మందికి స్మార్ట్ టీవీలు, స్మార్ట్ వాచీలు వెండి గ్లాసులు అందజేశారు. మున్ముందు మా షాపింగ్ మాల్‌ను కడప జిల్లా ప్రజలు ఎంతో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ సిబ్బంది నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోర్కెలు సాధించుకున్న అంగన్‌వాడీలకు అభినందనలు:సిపిఐ

నగర సమగ్రాభివృద్ధికి ఉద్యమిద్దాం! సిపిఐ నగర కార్యవర్గ సమావేశంలో నగర కార్యదర్శి యన్.వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : అంగన్‌వాడి ఉద్యోగులు గత 42 రోజులుగా మొక్కవోని పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని, కుయుక్తులను సైతం ఎదుర్కొని సమ్మెను జయప్రదం చేసి, తమ కోర్కెలు సాధించుకున్నందుకు భారత కమ్యూనిస్టు పార్టీ అభినందనలు తెలియజేస్తున్నదని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ నగర కార్యాలయంలో సిపిఐ నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ ప్రభుత్వం జీతాలు పెంచడానికి అంగీకరించి అంగన్‌వాడీ సంఘాలతో ఒప్పందం చేయడం హర్షణీయమన్నారు. అంగీకరించిన అంశాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎటువంటి కక్షసాధింపులకు పాల్పడకుండా ఉద్యోగుల హక్కులను గౌరవించాలన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు జరపమని గత 42 రోజులుగా సమ్మె చేసిన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక విధాలుగా అంగన్‌వాడీలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ కుయుక్తులను కార్మిక సంఘాలు ఏఐటియుసి, సిఐటియు, ఇఫ్టూ అండతో ఉమ్మడిగా ఉద్యోగులంతా ఒక్కటై ఎదిరించడం అభినందనీయమన్నారు. కార్మికుల ఐక్యత, ఇతర సంఘాల, రంగాల కార్మికుల సంఘీభావం, ప్రజల మద్దతు అవసరమని అంగన్‌వాడీ సమ్మె తెలియజేస్తున్నదని, సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సంఘాలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. ప్రజా వ్యతిరేక పాలకుల నుండి రాష్ట్రాన్ని రక్షించుకోవాలని, దేశాన్ని కాపాడుకోవాలని, కడప నగర సమగ్ర అభివృద్ధికి సిపిఐ తాగు ఉద్యమ కార్యచరణ చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. వివిధ రకాల స్థానిక సమస్యలపై కడప కార్పొరేషన్ కార్యాలయం వద్ద, కడప తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఆవుల నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, అంకుశం, సుబ్బరాయుడు, భీమరాజు, ఆర్ బాబు, చైతన్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

అక్కా, చెల్లెమ్మలకు అండగా ప్రభుత్వం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్కా చెల్లెమ్మలకు అండగా నిలిచి ఇచ్చిన హామిని నిలబెట్టుకుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశ భవనంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని డ్వాక్రా సంఘాల మహిళలకు మెగా చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాల్టీలో గల డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు దాదాపు రూ.19కోట్ల 40లక్షలు అందించడం జరుగుతుందని అన్నారు. డ్వాక్రా మహిళలకు తీసుకున్న రుణానికి వడ్డీ మాఫీ ప్రభుత్వం చెల్లించిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 98శాతం అమలుచేశారన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేశారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. మేలు జరిగింటేనే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి నాగరాజు, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, మెప్మా అధికారి కెజియాజాస్మిన్‌తో పాటు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జగన్‌కు భాసటగా నిలవండి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

1,197 పొదుపు సంఘాలకు లబ్ది -రూ.11కోట్లు ఖాతాల్లో జమ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు ఇచ్చిన హామీ మేరకు వరుసగా నాలుగవ విడత వైఎస్ఆర్ ఆసరా నిధులను విడుదల చేయడం ద్వారా ఎర్రగుంట్ల పురపాలిక, గ్రామీణ ప్రాంతాల్లో 1,197 పొదుపు సంఘాలకు ఆర్థిక లబ్ది చేకూరిందని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి వివరించారు. పురపాలిక నాలుగవ కౌన్సిల్ వార్డులో ఆయన చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ కల్లూరు సునీత, వార్డు పర్యవేక్షకులు చంద్ర ఓబుల్‌రెడ్డిలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని 498 సంఘాలకు రూ.4,15,91,790 అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని 699 సంఘాలకు గాను రూ.6,77,35,000 వంతున ఆసరా నిధులు లబ్దిదారుల ఖాతాల్లో మంగళవారం ముఖ్యమంత్రి జమ చేయడం జరిగిందని చెబుతూనే ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో నిలుస్తారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జరుగనున్న ఎన్నికల్లో వైసీపీకి బాసటగా నిలవడం ద్వారా అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అంతకుముందు నాయకులకు పర్యటనలో ఘనస్వాగతం లభించింది. పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలలో

రజత పతకం సాధించిన సంగా భవ్య

విశాలాంధ్ర-కడప : ఈ నెల 19, 20, 21వ తేదీలలో రాజస్థాన్ రాష్ట్రం సవాయి మాదాపూర్ నందు జరిగిన 40 వ జూనియర్, 39 వ సీనియర్ (కొరిగి) జాతీయ స్థాయి పోటీలు జరిగాయి. ఈ టోర్నమెంట్‌లో కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన సంగా భవ్య సీనియర్ అండర్ 73 విభాగంలో రజత పతకం సాధించినట్టు మాస్టర్ ఎస్. నాయబ్ రసూల్ తెలిపారు. ఈ జాతీయస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టుకు మాస్టర్ నాయబ్ రసూల్ కోచ్ గా వ్యవహరించినట్టు తెలిపారు. కడప జిల్లాకు పతకం తెచ్చిన శుభసందర్భంలో కడప జిల్లా టెక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు శివశంకర్ రెడ్డి అభినందనలు తెలియజేసారు.

నేడు డ్వాక్రా సంఘాల మహిళలకు

చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని 476 డ్వాక్రా సంఘాలలోని 47 89 డ్వాక్రా మహిళలకు 3.26 కోట్లు మంజూరైనట్టు ఏపీఎం దేవసేన తెలిపారు. నాలుగవ విడత ఈ వైఎస్ఆర్ ఆసరా కింద మహిళా సభ్యులకు మంజూరు అయినా చెక్కులను జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఆ నిధులను మంజూరు చేసిందని ఆమె తెలిపారు స్థానిక ఆర్ సి ఎం చర్చ్ లో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభ కు డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు అందరూ హాజరు కావాలన్నారు. లబ్దిదారులందరికీ మంజూరైన చెక్కులను రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనేదే ప్రభుత్వ ఆశయమని ఆమె అన్నారు.